క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



గద్వాల రూరల్: సీఎంఆర్ఎఫ్ పేదలకు వరంగా మారిందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో గద్వాల, మల్దకల్ మండలాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు ఎల్ఓసీ చెక్కులు పంపిణీ చేశారు. పట్టణంలోని ఈదమ్మ గుడి నుంచి అయిజ వెళ్లే మార్గంలో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీధర్‌గౌడ్, గ్రంథాలయ జిల్లా చైర్మన్ జంబు రామన్‌గౌడ్, కౌన్సిలర్ శ్రీను, భగీరథ వంశీ, జయరాం, లక్ష్మణ్, హరీష్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలంలోని వల్లూరు గ్రామానికి చెందిన పార్వతమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువజన నాయకుడు ఆర్ కిశోర్ వల్లూరుకు చేరుకొని మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట నాయకులు నాగన్న, రత్నం, శ్రీను, వెంకట్రాములు, ముని, ప్రభాకర్, గోపాల్, తదితరులు ఉన్నారు.

అయ్యప్ప స్వామి ఆలయంలో పడిపూజ



ఉండవెల్లి: మండల కేంద్రంలోని మణికంఠ అయ్యప్ప స్వామి ఆలయంలో పడి పూజ నిర్వహించారు. శుక్రవారం అయ్యప్ప స్వామి జన్మనక్షత్రం కావడంతో ఆలయంలో పంచామృతాభిషేకాలు నిర్వహించారు. భక్తుడు కృష్ణ ఆధ్వర్యంలో పద్దెనిమిది మెట్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త దామోదర్ రెడ్డి, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

జూన్ 15 నాటికి జీతాలు చెల్లిస్తాం



మానవపాడు: మండలంలోని కలుకుంట్ల గ్రామ శివారు ప్రాంతంలో నది బయో ప్రొడక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఎదుట జీతాలు చెల్లించాలని వారం రోజులుగా ఉద్యోగులు ధర్నా నిర్వహిస్తున్నారు. దీంతో శుక్రవారం కంపెనీ యాజమాన్యం మురళీకృష్ణ, నాగేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్వర్లుతో ఉద్యోగులతో పాటు కలుకుంట్ల సర్పంచ్ ఆత్మలింగారెడ్డి, మహేశ్వర్‌రెడ్డిల ఆధ్వర్యంలో చర్చలు జరిపారు. మే 13న రెండు నెలల జీతాలు, జూన్ 15నాటికి పూర్తిస్థాయిలో అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఎడ్ల బండ్ల గిరక పోటీలు

గట్టు: మండలంలోని బల్గెరలో దిగంబర స్వామి జాతర సందర్భంగా ఎడ్ల బండ్ల గిరక పోటీలను శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు బల్గెర హనుమంతునాయుడు హాజరై ప్రారంభించారు. పలు గ్రామాలకు చెందిన రైతులు పోటీల్లో పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుంచి పోటీలను తిలకించేందుకు రైతులు తరలివచ్చారు. కార్యక్రమంలో గ్రామస్తులు కిష్టప్ప, బత్తలయ్య, బాసు గోపాల్, హనుమంతు, ఈరన్న, గ్రామ యువకులు పాల్గొన్నారు.

విద్యార్థిని అదృశ్యం

గద్వాల క్రైం: విద్యార్థిని అదృశ్యమైన ఘటన శుక్రవారం జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్ఐ అబ్దుల్‌షకుర్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన ఓ మైనర్ విద్యార్థిని శుక్రవారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లింది. సాయంత్రం వరకు ఇంటికి రాలేదు. బాధిత కుటుంబసభ్యులు బంధువుల, స్నేహితుల వద్ద వాకబు చేసినా ఆచూకీ లభించలేదు. దీంతో విద్యార్థిని తల్లి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



కేటీదొడ్డిలో నివాళులర్పిస్తున్న నాయకులు



శాంతినగర్‌లో పాల్గొన్న వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు



ఉండవెల్లి తక్కశిలలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సీఐ సూర్యానాయక్

అంబేడ్కర్‌కు ఘన నివాళి

జిల్లా వ్యాప్తంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం, టీజేఎస్, సీపీఐ, సీఐటీయూ, టీఎస్ఎస్ఎఫ్, అఖిల పక్షం నాయకులు, కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మానవపాడులో ఎమ్మెల్యే అబ్రహం హాజరై మాట్లాడారు. సమాజంలో కుల వివక్ష, అంటరానితనం రూపుమాపేందుకు బీఆర్ అంబేడ్కర్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఉండవెల్లి మండలం తక్కశిలలో అలంపూర్ సీఐ సూర్యానాయక్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

–సాక్షి, నెట్‌వర్క్



ఇటిక్యాల మండలం షేకుపల్లిలో ..



గద్వాలలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న అఖిలపక్షం నాయకులు



అలంపూర్‌లో ..



అయిజలో అంబేడ్కర్ విగ్రహంవద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



మల్దకల్ తహసీల్దార్ కార్యాలయంలో..



గద్వాలలో నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



ధరూరులోని నెట్టెంపాడులో..



ఉండవెల్లిలో ..



ఇటిక్యాల మండలంలోని బీచుపల్లి ..



మానవపాడులో..



గద్వాలలో..



గట్టు మండలం బల్గెరలో నివాళులర్పిస్తున్న నాయకులు



మానవపాడులో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే వీఎం అబ్రహం



అలంపూర్‌లో నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

క్రీడలతో బంగారు భవిష్యత్



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దాతలు, నాయకులు

అలంపూర్: క్రీడలతో బంగారు భవిష్యత్ ఉంటుందని మున్సిపల్ వైస్‌చైర్మన్ శేఖర్‌రెడ్డి అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా పట్టణంలో నిర్వహించిన ఓపెన్ టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు శుక్రవారం బహుమతులను అందచేశారు. మొదటి విజేతగా నిలిచిన అలంపూర్‌కు చెందిన గౌతమ్ జట్టుకు గొందిమల్ల సర్పంచ్ వసుంధర రెడ్డి రూ.30 వేలు, రెండో స్థానంలో నిలిచిన పట్టణంలోని అంబేడ్కర్ కాలనీకి చెందిన జట్టుకు మున్సిపల్ వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి ఇమాంపురం యువజన నాయకుడు చాంద్‌బాషా కలిసి రూ. 20 వేలు అందజేశారు. విజేతలకు పలువురు అభినందించారు. కార్యక్రమంలో టీ.నారాయణ రెడ్డి, సుదర్శన్ గౌడ్, పెద్ద రెడ్డి, వెంకటరమణయ్య శెట్టి, మధు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

అమరచింత: మండలంలోని నాగల్‌కడ్మూర్‌లో అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి మేర్వరాజు పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకమన్నారు. మహానుభావుడి జయంతి రోజున పార్టీ పరంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. అదేవిధంగా ఆత్మకూర్ మండలంలోని మూలమళ్లలో వివేకానంద సేవా సమితి, అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కుర్వ హరీశ్, ప్రధాన కార్యదర్శి రంజిత్ రెడ్డి, దళిత మోర్చా అధ్యక్షుడు వెంకటేష్, శివ, మహేష్, వేంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్ ఔదార్యం.. ఫ్రీజర్ వితరణ

అమరచింత: ఆత్మకూర్ పట్టణంలో నిరుపేదల చనిపోతే మృతదేహాలను ఉంచడానికి కౌన్సిలర్ పోషన్న తన సొంత డబ్బులతో ఫ్రీజర్‌ను కొనుగోలు చేసి మున్సిపాలిటీకి వితరణ చేశారు. తన వార్డు ప్రజలతో పాటు పట్టణంలోని ప్రతి ఒక్కరికీ దీనిని వినియోగించుకునే విధంగా మున్సిపాలిటీకి అందించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి, వైస్ చైర్మన్ విజయ భాస్కర్, మాజీ ఎంపీపీ శ్రీధర్‌గౌడ్, విరేశలింగం, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



అభినందిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి

గ్రామసభలతో సమస్యలు పరిష్కారం

గట్టు: గ్రామాలలో నెలకొన్న సమస్యలు గ్రామసభలతో పరిష్కారం అవుతాయని సర్పంచ్ ధనలక్ష్మి అన్నారు. శుక్రవారం సర్పంచ్ అధ్యక్షతన గ్రామ పంచాయతీ భవనంలో గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకొచ్చారు. గ్రామంలోని పుర సంబావి దగ్గర ఉన్న పంచాయతీ దుకాణాలకు వేలం పాట నిర్వహించాలని కోరారు. నేతాజీచౌక్‌లో చింతచెట్టు దగ్గర, బస్టాండ్ వద్ద కొత్తగా షాపింగ్ కాంప్లెక్స్‌లను నిర్మించాలని వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసేందుకు కృషి చేయాలని తెలిపారు.

అధికారుల అలసత్వం ప్రజల అవస్థలు



చర్లగార్లపాడులో రోడ్డుపై నిలిచిన మురుగు



మల్దకల్‌లో రోడ్డుపై..

గ్రామాలలో పారిశుద్ధ్యం పడకేసిన అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు. మురుగు చెరువులా తలపిస్తున్నా అధికారులు ఏ మాత్రం చర్యలు తీసుకోవడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇళ్ల మధ్యనే మురుగు నిలువడంతో మండలంలోని వివిధ కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని చర్లగార్లపాడు, నాగర్‌దొడ్డి, మల్దకల్, అమరవాయి, ఎల్కూరు, విఠలాపురం, మద్దెలబండ, బిజ్వారం గ్రామాల్లోని వివిధ కాలనీలలో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాలలో మురుగునీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

–మల్దకల్

రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు



మాట్లాడుతున్న రామచంద్రారెడ్డి

అయిజ: కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌ల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలు చేస్తే బీజేపీ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని భావించి బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా అమలు చేయడం లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యం కోసం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకంపై బీఆర్ఎస్ నిర్లక్ష్యం తగదన్నారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్క కార్యకర్త నిరంతరం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూలు పార్లమెంట్ పూర్తి సమయ విస్తారక్ కేతూరి బుడ్డన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి జలగరి అశోక్, పట్టణ ప్రధాన కార్యదర్శులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌ల పాల్గొన్నారు.